W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-1-2026





## పేదల ముఖాల్లో చిరునవ్వు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలి. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది" అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

04



02

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

విద్యార్థుల నుంచి వాహనదారుల వరకు అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పినపాక మం డలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే భద్రతా నియమాల పోస్టర్లను ఆవిష్కరించారు.



05

## పోలంపల్లిలో ఘర్షణలకు పాల్పడితే సహించేది లేదు

మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఓటమిని జీర్ణించుకోలేక గెలిచిన సర్పంచ్ మద్దతు దారులపై ప్రత్యర్థి, అనుచ˘రులు దాడులకు పాల్పడ డంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ఫిర్యాదు అందు కున్న కారేపల్లి పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు. ఘర్షణకు పాల్పడ్డ ఇరు వర్గాలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.



# ఎన్నికల శంఖారావం షురూ!

## కొత్తగూడెం కార్పొరేషన్‌కు రిజర్వేషన్లు ఖరారు



- మేయర్ పదవి ఎస్టీ జనరల్ కు రిజర్వుడ్
- అశ్వరావుపేట ఇల్లెందు మున్సిపాలిటీలకు కూడా
- ఉత్సాహంగా పోటీదారులు
- బరిలో నిలబడేందుకు మొదలైన చర్చలు

03

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు.

భద్రాద్రి బ్యూరో మహా




## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బ్యాంకు ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు శనివారం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీబీ మేనేజర్ వీరన్న, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు ఇన్సూరెన్స్ పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా 10 లక్షల పైన వర్తిస్తుందని సూచించారు. అనంతరం నాయకులు కొద్దిసేపు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు, మారెళ్ళ దేవేందర్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, బడ్డీ వెంకటయ్య, బొమ్మగాని రామనాథం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు సురేష్, నాగరాణి, శ్రీనివాస్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి



**నేలకొండపల్లి, మహా:** గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని “అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి సూచించారు. గ్రామంలో నిర్వహించిన షటీల్, వాలీబాల్, క్రికెట్ పోటీలలో విజేతలకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపోందిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు. క్రీడల వలన గ్రామీణ యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి...సమాజ సేవా వైపు పయనించాలని సూచించారు. క్రీడల నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు. వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు, కొత్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి, శంకర్రావు, పసుపులేటి నరసింహారావు, సుంకర నరసింహారావు, సాయి, చింటూ, వాసంశెట్టి ఆజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్‌ను పరామర్శించిన అన్నారుగూడెం నాయకులు

**తల్లాడ, మహా న్యూస్:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెంకు చెందిన బీజేపీ నాయకుడు యల్లంకి సుధాకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు కెవి, ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పొన్నం కృష్ణయ్య, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్ రావు ఉన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**పినపాక,మహా:** విద్యార్థుల నుంచి వాహనదారుల వరకు అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే భద్రతా నియమాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఓవర్ లోడు, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కోసం వ్యాస, డ్రాయింగ్ పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, స్థానిక యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే



**పినపాక,మహా:** గంగిరెడ్డి పెద్ద రంగారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పినపాక మండలం ఐలాపురం వద్ద ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. పలు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మండలంతో పాటు పరిసర ప్రాంతాల జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, గ్రామీణ స్థాయిలో క్రీడా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కరకగూడెం జట్టు, ఈ బయ్యారం జట్టు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఈ బయ్యారం జట్టు ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో సమతూకంగా రాణించి ఈ బయ్యారం జట్టు ట్రోఫీని సొంతం చేసుకుంది. కరకగూడెం జట్టు కూడా చివరి వరకు పోరాడి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గెలుపొందిన ఈ బయ్యారం జట్టు క్రీడాకారులకు ఆయన చేతుల మీదుగా ట్రోఫీతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు రావడం అభినందనీయమని, క్రీడలు క్రమశిక్షణతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌లు మరిన్ని నిర్వహించి యువతకు అవకాశాలు కల్పించాలని సూచించారు. పోటీలు విజయవంతంగా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడాపై ఆసక్తిని మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావం షురూ!

- కొత్తగూడెం కార్పొరేషన్ కు రిజర్వేషన్లు ఖరారు
- మేయర్ పదవి ఎస్టీ జనరల్ కు రిజర్వుడ్
- అశ్వరావుపేట ఇల్లెందు మున్సిపాలిటీలకు కూడా
- ఉత్సాహంగా పోటీదారులు
- బరిలో నిలబడేందుకు మొదలైన చర్చలు






**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయని పేర్కొన్నారు. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మున్సిపాలిటీ...

అశ్వరావుపేట మున్సిపాలిటీ 22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9, ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22, బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3, సాధారణ మహిళలు6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్ 5(10, 11, 13, 18, 19)గా ఖరారు అయ్యాయి.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్...

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30, అన్‌రిజర్వ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53, మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54, 36,7,22,4,56,8,41,37,57,2,1,16 అన్‌రిజర్వ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58గా నిర్ణయించబడ్డాయి.



## ఇల్లందు మున్సిపాలిటీ...

ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3, ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21, బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17, సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్ 6(1, 7, 8, 20, 22, 23)గా ఖరారు అయ్యాయి. ఇదిలా ఉండగా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ దారులు ఉత్సాహంగా ఉన్నారు.

## మేయర్ పదవి ఎస్టీ జనరల్‌కు రిజర్వుడ్..

రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. దీంతో భఅబశ్రీశ్రీద్రాద్రి కొత్తఅబశ్రీశ్రీగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐడిఓసిలో శనివారం వార్డుల వారిగా రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో కేటాయింపులు చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ జనరల్ కు కేటాయించగా, అశ్వరావుపేట మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళ, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయిస్తూ అధికారికంగా ప్రకటించారు. కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు తొలిసారిగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగూడెంలో పాల్వంచఅబశ్రీశ్రీ, సుజాతనగర్‌ను కలపడంతో మొత్తం 60 డివిజన్లుగా ఏర్పాటు చేశారు. దీంతోపాటు నరసరావుపేట కూడా కొత్తగా మున్సిపాలిటీ అవడంతో అక్కడ కూడా 20 వార్డుల రిజర్వేషన్ ను లాటరీ ద్వారా తీశారు. గతంలో ఉన్న ఇల్లెందు మున్సిపాలిటీ 24 వార్డులు ఉండగా అక్కడ కూడా లాటరీ పద్ధతి ద్వారా రిజర్వేషన్ కేటాయించారు. ఇప్పటికే ఎదురుచూస్తున్న ఆశావాహులు ఏ వార్డుల్లో ఎవరు పోటీ చేసే అవకాశం ఉందో అనేది రిజర్వేషన్ జాబితాను చూసుకుని పోటీకి సిద్ధపడుతున్నారు.

# గ్రామాల భివృద్ధిలో సర్పంచులే కీలకం





**పినపాక,మహా:** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీడీవో సంకీర్త్ స్పష్టం చేశారు. దేశంలో ప్రజల అభ్యున్నతి కోసం ఖర్చు చేసే ప్రభుత్వ నిధులకు ఒకవైపు గవర్నర్ సంతకం చేస్తే, మరోవైపు గ్రామస్థాయిలో సర్పంచ్ సంతకం ఉంటుందని ఆయన అన్నారు. అభివృద్ధి అమలులో సర్పంచుల బాధ్యతలు విస్తృతంగా ఉంటాయని, వారి చొరవతోనే గ్రామాలు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. శనివారం పినపాక రైతు వేదికలో మండలంలోని సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో సంకీర్త్‌తో పాటు ఎంపీ ఓ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పంచాయతీ పాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సర్పంచులు ముందుండాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, పచ్చదనం వంటి అంశాల్లో సర్పంచుల పాత్ర కీలకమని ఎంపీడీవో తెలిపారు. గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, వాటిని కార్యాచరణలో పెట్టాలని సూచించారు. నిధుల వినియోగంలో నియమ నిబంధనలు పాటిస్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఎంపీ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలన ఉంటేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. వాటిపై ఎంపీడీవో, ఎంపీ ఓ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. సమావేశం గ్రామీణ అభివృద్ధిపై సర్పంచుల్లో మరింత అవగాహన పెంచినదిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి, ఎంఈఓ నాగయ్య, 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు.



## బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో
# చరిత్రాత్మక ఘట్టం

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి) చరిత్రలో శనివారం ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది. ఈ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా ప్రసవ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. సారపాకకు చెందిన భానోత్ మమత అనే మహిళకు ప్రసూతి వైద్యురాలు డా. అనూష లక్ష్మి నేతృత్వంలోని వైద్య బృందం అత్యంత నైపుణ్యంతో ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మమత పండంటి మగబిడ్డకు జన్మనివ్వగా, ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

**ఎమ్మెల్యే, కలెక్టర్ చొరవతోనే సాధ్యం..**

2022లో 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ, సరైన మౌలిక వసతులు, వైద్య పరికరాల లేమితో శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి.ఈ సమస్యను గుర్తించిన లిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ తక్షణ స్పందనతో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చారు. దీంతో నేడు ఈ చారిత్రాత్మక శస్త్రచికిత్స సాధ్యమైంది. పేద ప్రజలకు పెద్ద ఊరట ఇకపై అత్యవసర ప్రసవాల కోసంభద్రాచలం లేదా కొత్తగూడెం వెళ్లాల్సిన అవసరం లేకపోవడం బూర్గంపాడు మండల పేద ప్రజలకు గొప్ప ఊరటగా మారింది. మండల ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ టీవీఏ ఈజేఏసి



**తల్లాడ, మహా:** తల్లాడ మండల పరిధిలో ఆర్.బిఫంక్షన్ హాల్‌లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆర్టిజన్ కార్మికుల సమావేశం నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటించింది. సంవత్సరాలుగా విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత, వేతనాల సవరణ, పని భారం, ప్రమాద భీమా, సేవా నియమాల స్పష్టత వంటి కీలక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, చర్చలు జరిగినా, ఇప్పటివరకు సరైన పరిష్కారం లభించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల కమిటీలు వేసి కార్యాచరణ రూపొందించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఐక్యంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని కమిటీ పిలుపునిస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని టీవీ ఏఈ జెఏసి డిమాండ్ చేస్తోంది. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని తాజాగా ఎన్నిక చేయడం జరిగింది.

# పేదల ముఖాల్లో చిరునవ్వు



**బూర్గంపహాడ్ మహా:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలి. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది" అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులతో పాటు, అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందజేశారు. ఆడబిడ్డలకు భరోసా: నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థికంగా భారంగా మారకూడదని, ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆపదలో ఆదుకునే సి ఏం ఆర్ ఆఫ్ ప్రాణాపాయ స్థితిలో ఉండి, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న వారికి సి ఏం ఆర్ ఎఫ్ ఒక వరమని, బాధితుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిధులు మంజూరు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజల ముంగిటకే పాలన: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ?"ప్రభుత్వం ఇచ్చే ఈ ఆర్థిక సాయం కేవలం కాగితం ముక్క కాదు, అది ఒక కుటుంబానికి ఇచ్చే భరోసా. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తమ కష్ట కాలంలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా వచ్చి చెక్కులు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అదివాసీల మధ్య చిచ్చు పెడుతుండ్రు



**కారేపల్లి, మహా :** రాజకీయ ప్రాభల్యం కోసం ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆదివాసి పోరాట హక్కుల సమితి(తుడుందెబ్బ) జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు కల్తి రాంప్రసాద్, జిల్లా నాయకులు పూనెం శివరామ్ లు ఆరోపించారు. శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి సర్పంచ్‌గా పోటీచేసి ఓటమి పొందిన పూనెం హిమబిందు లు పోలీసులను ఆశ్రయించారు. వారికి మద్దతుగా పోలంపల్లి నాగయ్యగుంపుకు చెందిన గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా కొమరం భీమ్ సెంటర్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ పోలంపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ గెలిచిన హేమలత ఆమె భర్త తో పాటు మరి కొంత మంది ఆదివాసీ గిరిజనులను పోలీసు కేసులతో భయభ్రంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక గిరిజనులను పావుగా వాడుకుంటూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని దీనిని సహించేది లేదన్నారు. పోలీసులు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహిరించి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ పెండెకట్ల యాకయ్య దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షులు తాటి రామారావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరి వట్టం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఈసాల రాంబాబు, ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కొర్స సంజీవ్ పాల్గొన్నారు.



# ప్రజావైద్యశాల నిర్మాణ పనులతీరును పర్యవేక్షించిన ఎమ్మెల్యే 'పాయం'

**బూర్గంపహాడ్ మహా:** స్ధానిక మండల ప్రజల చిరకాలవాంఛగా కొనియాడబడుతూ సుమారు 2.70 కోట్ల అంచనావ్యయంతో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మిస్తున్న మండల కేంద్రంలోని ప్రజా వైద్యశాల నందు జరుగుతున్న పనులతీరును పర్యవేక్షిస్తూ త్వరగతిన పనులు జరిగేలా ముమ్మర ప్రయత్నాలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



# పోలంపల్లిలో ఘర్షణలకు పాల్పడితే సహించేది లేదు

## ఇరు వర్గాలపై బైండోవర్ ఎస్సై గోపి



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఓటమిని జీర్ణించుకోలేక గెలిచిన సర్పంచ్ మద్దతు దారులపై ప్రత్యర్థి, అనుచరులు దాడులకు పాల్పడడంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని ఫిర్యాదు అందుకున్న కారేపల్లి పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు. ఘర్షణకు పాల్పడ్డ ఇరు వర్గాలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పోలంపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికలు ముగిసిన అనంతరం ఓటమిపాలైన ప్రత్యర్థి,వారి అనుచరులతో కలిసిసర్పంచ్ మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారని ఇరు వర్గాల ఫిర్యాదును పరిశీలించి14 మందిపై కేసు నమోదు చేసినట్లుఎస్ఐ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఘర్షణలకు పాల్పడకుండా సుమారు 20 మందిని తహాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు స్పష్టం చేశారు. బైండోవర్ చేసిన వ్యక్తులు ఎవరైనా ఘర్షణకు కానీ దాడులకు పాల్పడితే 2 లక్షల రూపాయలు జరిమానా, లేదా సంవత్సరం పాటు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.

# భాగ్యనగర్‌తండా అభివృద్ధికీ అందరం కృషి చేద్దాం: సర్పంచ్ హీరాలాల్



**కారేపల్లి, మహా:** భాగ్యనగర్‌తండా పంచాయతీ అభివృద్ధి పార్టీలకు అతీతంగా ఐక్యం కృషి చేద్దామని సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. భాగ్యనగర్ తండా గ్రామసభ శనివారం సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోవీధి దీపాలు ఏర్పాటు, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగింపు వంటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో రహదారులన్ని సీసీ రోడ్లుగా మార్చి రహదారి ఇబ్బందులను తొలగించనున్నట్లు తెలిపారు. ఈసంధర్భంగా గ్రామస్తులు స్ధానిక ఉద్యోగులు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ జీపీవో బి.సుమతి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు హతం

**చర్ల మహా:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. శనివారం ఉదయం చత్తీస్గడ్ లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఇందులో భద్రతా బలగాలకు మోస్ట్ వాంటెడ్గా ఉన్న మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు అలియాస్ మొంగు( 57 ) మరణించాడు.పాపారావు దండకారణ్య ప్రాంతంలో మావోయిస్టు పార్టీలో కీలక వ్యూహకర్తగా వ్యవహరిస్తున్నాడు. తనకోసం చాలా కాలంగా గాలిస్తున్న భద్రత బలగాలనుంచి పాపారావు గత ఏడాది నవంబర్ 11న జరిగిన ఎన్కౌంటర్ నుండి తప్పించుకోగా ఆయన భార్య పామేరు ఏరియా కమిటీ కార్యదర్శి ఊర్మిళ మద్దెడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్న మృతి చెందారు పాపారావు తృటిలో తప్పించుకున్నారు.చత్తీస్గడ్ లోని కిష్టారం ప్రాంతానికి చెందిన పాపారావు,మాడ్వి హిడ్మా వంటి సీనియర్లు మరణించిన తర్వాత దక్షిణ బస్తర్లో అణువణువు తెలిసిన వ్యక్తి. 2013లో బీజాపూర్ జిల్లా పామేడ్ ఏరియా కమిటీ కార్యదర్శిగా కూడా పనిచేశారు.దీర్ఘకాలిక సాయుధ పోరాట పందాను కొనసాగిస్తున్న మావోయిస్టు నేతల్లో పాపారావు ముఖ్యుడు. ఆయన గత 40 ఏళ్లుగా విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నాడు.ఆయనను అంతమందించేందుకు గత కొద్దిరోజులుగా “ఆపరేషన్ పాపారావు” పేరుతో భద్రత దళాలు చత్తీస్గఢ్ అడవులను అణువణువునా జల్లెడ పడుతున్నాయి.ఈ క్రమంలో శనివారం తెల్లవారు జామున ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పాపారావు దళం సంచరిస్తుందన్న సమాచారం మేరకు బస్టర్ ఐజి శ్రీ పి.సుందర్ రాజన్ నేతృత్వంలో డి ఆర్జి స్పెషల్ టాక్స్ ఫోర్స్(రూఖీ),కోబ్రా దళాలు జాయింట్ కూంబింగ్ ఆపరేషన్ ను ప్రారంభించాయి. ఈ క్రమంలో జరిగిన భీకర కాల్పుల్లో పాపారావు తో పాటు మరో మావోయిస్టు మరణించాడు.పాపారావు పై కోటి రూపాయల రివార్డు ఉంది. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో మావోయిస్టు మృతదేహాలతో పాటు రెండు అత్యంత ఏకే 47 వంటి ఆయుధాలను ఎన్కౌంటర్ స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు.





## రైతు ముంగిట పశు వైద్య సేవలు

**నేలకొండపల్లి, మహా:** రైతు ముంగిట పశు వైద్య సేవలు అందించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో పి. రూప్ కుమార్ తెలిపారు. మండలం లోని రాయగూడెం లో శనివారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ను నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లా లో 248 గోపాలమిత్రల ద్వారా రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. అందుకు గోపాలమిత్ర ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర ల ౖ వైద్య సేవలతో రైతులు పశు సంతతి ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోపాలమిత్ర లకు అందాల్సిన పెండింగ్ ౖ ప్రోత్సాహకాలను సోమవారం నాటికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ ప్రేమకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.కిషోర్, చెరువుమాదారం వైద్యాధికారి డాక్టర్. సాహితీ, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.






## సారపాక గ్రామంలో మహిళలకు రంగవల్లి ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానం

**బూర్గంపహాడ్ మహా:** ఎప్పటిలాగానే పార్టీలకతీతంగా, కులాలు--మతాలకు అతీతంగా ప్రజాసేవలో ముందుండే కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్ సారపాక గ్రామంలో మహిళా సోదరీమణుల కోసం నిర్వహించిన రంగవల్లి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, రెండో, మూడో బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని మహిళల ప్రోత్సాహం, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ, అలాగే గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలను ఎప్పటికీ కొనసాగిస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే కష్టాలు గానీ, నష్టాలు గానీ ఏ సందర్భమైనా తాను గ్రామ ప్రజలతో కలిసి నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంగువ రమేష్ గారి సేవాభావాన్ని అభినందించారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.



## బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు వితరణ

**కారేపల్లి,మహా:** సింగరేణి మండల పరిధిలోని మేకల తండా లో అనారోగ్యంతో మృతి చెందిన బానోతు కొండమ్మ మృతదేహాన్ని గంగారం తండా సర్పంచ్ నునావత్ కిరణ్ నాయక్, భూక్యా రమేష్ , నివాళులు అర్పించారు అనంతరం కుటుంబాన్ని అండగా నిలిచారు.కుటుంబ అవసరాల కోసం ఐదు వేల రూపాయలను వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ నాయక్ మాట్లాడుతూ అదేవిధంగా కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.

